RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 47 | పేజీలు : 4 | మంగళవారం 18 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## హర్మ్యూజ్ జలసంధిలో మరో నౌక లక్ష్యంగా దాడి..

- దెబ్బతిన్న ఇంజిన్ రూమ్
- హర్మ్యూజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై దాడి
- ఈ ఘటనలో నౌక ఇంజిన్ రూమ్ ధ్వంసం, ఒక సిబ్బందికి గాయాలు
- ఈ దాడి వల్ల పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని వెల్లడి

### బీసీ రిజర్వేషన్లు, ప్రత్యక్ష ఎన్నికలకు

# ఆమోదం!



సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు ఆమోదం

పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్

డెడికేటెడ్ కమిషన్ నివేదికపై లోతుగా చర్చించి నిర్ణయం

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సుదీర్ఘ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రధానంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలన్న నిర్ణయానికి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, - మిగతా3లో



## పీఎం కేర్స్ ఫండ్‌కు రికార్డు స్థాయి నిధులు

- రూ.8,452 కోట్లకు చేరిన కార్పస్!
- ఇప్పటివరకూ ఇదే అత్యధిక కార్పస్
- పొదుపు ఖాతాల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లకు నిధుల మళ్లింపు
- పెట్టుబడుల వ్యూహం మార్పుతో పెరిగిన రాబడి
- కొవిడ్ బాధితుల పిల్లల కోసం కొనసాగుతున్న ఖర్చులు

### పెట్టుబడుల్లో

# ఏపీ దూకుడు

- దేశంలోనే 2వ స్థానం
- చంద్రబాబు విజన్ వల్లేనన్న మంత్రి లోకేశ్
- నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీకి దేశంలో 2వ స్థానం
- కేవలం 24 నెలల్లోనే 9వ స్థానం నుంచి రెండో ర్యాంకుకు చేరిన రాష్ట్రం
- సీఎం చంద్రబాబు నాయకత్వమే కారణమన్న మంత్రి లోకేశ్
- స్పష్టమైన విజన్, పారదర్శక పాలనే విజయానికి మూలమని వెల్లడి
- ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు ఏపీపై ఉందని వ్యాఖ్య



**అమరావతి**

నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండో స్థానానికి చేరుకుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కేవలం 24 నెలల వ్యవధిలోనే రాష్ట్రం 9వ స్థానం నుంచి 2వ స్థానానికి ఎగబాకిందని ఆయన వెల్లడించారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, పారదర్శక పాలన, వ్యాపార నిర్వహణలో వేగం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) వంటి అంశాలే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి" అని వివరించారు. రాష్ట్రం - మిగతా3లో




## అమెరికా కలలకు గండి..

- భారీగా పడిపోయిన భారతీయుల గ్రీన్ కార్డ్ ఆమోదాలు
- భారతీయుల కోసం ఉద్దేశించిన ఈబీ-1ఏ గ్రీన్ కార్డ్ ఆమోదం రేటు భారీగా పతనం
- 2025లో 49.1శాతంగా ఉన్న రేటు 2026 ప్రథమార్ధంలో 35 శాతానికి క్షీణత
- అధికారుల కఠిన వైఖరి వల్లే తిరస్కరణలు పెరిగాయంటున్న ఇమ్మిగ్రేషన్ నిపుణులు
- భారత టెక్ ప్రొఫెషనల్స్‌పై ఈ ప్రభావం అత్యధికంగా ఉన్నట్టు వెల్లడి

## మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి

- రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు
- పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య
- కళ్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు



## స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీలతో కలిసి బరిలోకి దిగుతాం

- స్థానిక ఎన్నికల కోసం మంత్రి సత్యకుమార్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్న మాధవ్
- ప్రతి గ్రామంలో కమలం జెండా ఎగిరేలా ముందుకు వెళ్లాలని శ్రేణులకు పిలుపు
- విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకున్నామని వ్యాఖ్య



## వందేమాతరం అలా పాడటం నేరమైతే.. గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి

వందేమాతరం వివాదంపై స్పందించిన ఖర్గే

సోనియా, రాహుల్‌పై ఫిర్యాదును ప్రశ్నించిన ఖర్గే

### ఔట్: 41.80 లక్షలు...

# డౌట్: 36.96 లక్షలు

### ఈసీ లక్షలాది ఓట్లను

# తొలగించింది



- మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ
- ఓటర్ల జాబితా నుంచి భారీగా ఓట్లు తొలగించారని ఆరోపణ
- సుమారు 73 లక్షల ఓట్లు తొలగించారన్న మహేశ్ కుమార్ గౌడ్
- బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని విమర్శ
- ఈసీని కేంద్రం పాకెట్ సంస్థగా మార్చిందంటూ వ్యాఖ్య

**హైదరాబాద్**

తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) విచక్షణా రహితంగా లక్షలాది ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సర్వే - మిగతా3లో



'సర్' ముసాయిదా జాబితాలో గ్రేటర్ పరిస్థితి ఇదీ..

25 నియోజకవర్గాల్లో మొత్తం ఓటర్లు 1.06 కోట్లు

64.75 లక్షల మంది ఓటర్ల వివరాలు డిజిటలైజ్

**హైదరాబాద్:**

గ్రేటర్ పరిధి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలలోని 25 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 41.80 లక్షల మంది ఓట్లు డేంజర్‌లో పడ్డాయి. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ముసాయిదా జాబితాలో వీరు ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ (ఏఎస్‌డీడీ) జాబితాలో ఉన్నట్లు ప్రకటించారు. ప్రస్తుతానికి వీరి ఓట్లు దాదాపుగా లేనట్లే. మూడు జిల్లాల్లో మొత్తం 1,06,55,878 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 64,75,153 మంది వివరాలు డిజిటలైజ్ అయ్యాయి. 41,80,725 మంది ఏఎస్‌డీడీ కేటగిరీల్లో ఉన్నారు. మొత్తం ఓటర్లలో వీరు 39.23 శాతం. వీరు కాక 13,83,472 మంది అనామలీస్, 23,13,150 మంది నో మ్యాపింగ్ కేటగిరీల్లో ఉన్నారు. వీరినీ కలిపితే 36,96,622 మంది వివరాలపై మరింత పరిశీలనకు అవకాశముంది. - మిగతా3లో

## విశాఖలో... దేశ దళపతితో జిల్లా దళపతి శేఖర్.



**గోరంట్ల ఆగస్టు 18 సీమ వార్త సాయంత్రం.** రాష్ట్రంలోని విశాఖపట్నంలో జరుగుతున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్ ను కలసి ఘనంగా సత్కరించారు శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జివిఎం శేఖర్. విశాఖ పట్నంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలకు స్థానిక బిజెపి జిల్లా అధ్యక్షులు జివిఎం శేఖర్ గోరంట్ల బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు హాజరయ్యారు.


మంగళవారం 18 ఆగస్టు 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా




# బీసీలపై జగన్ కడితే ... కూటమి వరాలిచ్చింది!

34 శాతం బీసీలకు రిజర్వేషన్ల కు గ్రీన్ సిగ్నల్..!!.. చరిత్రలో....బీసీలు మరిచిపోలేనిరోజు..!"

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత... స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై హర్షం.

గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.1/3 శాతం అమలు...

సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు

బీసీలకిచ్చిన మరో హామీని నిలబెట్టుకున్న కూటమి.. రిజర్వేషన్లతో బీసీలకు మరిన్ని పదవులు

వైసీపీ నిర్వాకంతో 16,800 పదవులకు దూరమైన బీసీలు ......బీసీలకు రాజకీయ గుర్తింపునిచ్చిన టీడీపీ

సీఎం చంద్రబాబు రాకతో మరోసారి మంచిరోజులు ప్రారంభం

సంక్షేమ దన్నుతో బీసీలకు ఆర్థిక భరోసా : మంత్రి సవిత

**పుట్టపర్తి డెస్క్ (అమరావతి) ఆగస్టు 18 సీమ వార్త సాయంత్రం.**

చరిత్రలో ఈరోజు బీసీలు మరిచిపోలేని రోజు... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది... గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 33.1/3 శాతం అమలు కాబోతున్నాయి...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సంతోషం వ్యక్తంచేశారు. బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు జగన్ ప్రభుత్వం కోత పెట్టడం వల్ల 16 వేలకు పైగా పదవులకు బీసీలు దూరమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసనసభలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల బిల్లు చర్చ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్.సవిత మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల పక్షపాత్రి ప్రభుత్వం తమదని మరోసారి రుజువైందన్నారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పించాలని నిర్ణయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.1/3 శాతం మేర రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై మంత్రిమండలిలో ఆమోదించామన్నారు. అసెంబ్లీలో కూడా ఆమోదిస్తున్నామన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు మొట్టమొదటిసారిగా 1994లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ఇప్పుడు మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పనతో బీసీలకు రాజ్యాధికారంలో అవకాశం కలుగుతుందన్నారు. తమను తాము పాలించుకునే అవకాశం కలుగుతుందని, చరిత్రలో నేడు మరిచిపోలేని రోజు అని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు.

**బీసీలను ప్రోత్సహించిన టీడీపీ**

బీసీలను రాజకీయంగా ప్రోత్సహించిన పార్టీ టీడీపీయేనని మంత్రి సవిత తెలిపారు. నేడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న కీలకమైన బీసీ నాయకులందరూ టీడీపీ ప్రోత్సహించనవారేనన్నారు. కింజరాపు ఎర్రన్నాయుడు, దేవేందర్ గౌడ్, కేఈ కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, తన తండ్రి ఎస్.రామచంద్రారెడ్డి వంటి ఎందరో బీసీ నేతలు అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు ప్రోత్సహంతో రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారని మంత్రి సవిత తెలిపారు.

**బీసీ రిజర్వేషన్లకు జగన్ కోత**

సీఎం చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ బీసీలకు మేలు చేసేలా పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బీసీలు ఎప్పుడూ టీడీపీ పక్షపాతమేనని జగన్ కక్షగట్టారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లలో కోత పెట్టి 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందన్నారు. - మిగతా3లో

# నోటీసులు అందుకున్న..... ఓటర్లందరూ విచారణకు రావాలి..!!

.....కేటాయించిన తేదీన సరైన రికార్డులతో హాజరు కాకపోతే, సంబంధిత వ్యక్తులు ఓటు హక్కును కోల్పోతారు.

.....నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తగిన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలిలి

.....జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్.

**అనంతపురం, ఆగస్టు 18 : సీమ వార్త సాయంత్రం.**



ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. కేటాయించిన తేదీన సరైన రికార్డులతో హాజరు కాకపోతే, సంబంధిత వ్యక్తులు ఓటు హక్కును కోల్పోతారన్నారు. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తగిన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు.ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా 31.07.2026న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం చేయగా, 31.07.2026 నుండి 30.08.2026 వరకు క్లెయిమ్ మరియు అభ్యంతరాలను దాఖలు చేయడానికి కాలపరిమితి ఉండగా, 31.07.2026 నుండి 28.09.2026 వరకు నోటీసు దశ/క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారం చేయడం, 03.10.2026న చివరి ప్రచురణ ఉంటుందని తెలిపారు. ఇందులో ఈఆర్ఓ / ఏఈఆర్ఓ కార్యాలయం నుండి నోటీసులు అందుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని, నోటీసు పొందిన ఓటర్లు నిర్ణీత తేదీన తగిన సరైన ఆధారాలు తీసుకొని కార్యాలయానికి వెళ్లి సమర్పించాల్సి ఉంటుందని, లేకపోతే ఓటు హక్కు ఉండదన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క ఓటర్లు గమనించాలన్నారు.

# "పచ్చ "ని పాలనలో... ఇంటింటా"పచ్చ"ని సంసారం..!!

.....పాతర్లపల్లిలో ఇంటింటా ఎన్డీయే కూటమి విజయాలు

....ప్రజలకు సంక్షేమ పథకాలు -- అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన.

రొద్దం మండలంలో డోర్ టు డోర్ కార్యక్రమాల్లో... మంత్రి భర్త వెంకటేశ్వరరావు.





# వినియోగదారుల.... హక్కుల సాధనే లక్ష్యం..!!

.....జాతీయ వినియోగదారుల సదస్సును విజయవంతం చేయాలి

.....సెప్టెంబర్ 12, 13 తేదీల్లో పుట్టపర్తిలో జాతీయస్థాయి వినియోగదారుల సదస్సు

.... హాజరైన క్యాప్ కొ చైర్మన్ సురేష్ కుమార్.



**అనంతపురం డెస్క్ ఆగస్టు 18 సీమ వార్త సాయంత్రం.**

సెప్టెంబర్ 12, 13 తేదీల్లో పుట్టపర్తిలో నిర్వహించనున్న జాతీయ వినియోగదారుల సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్రఉత్తమ సామాజిక వినియోగసేవా అవార్డు గ్రహీత, అనంతపురం జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య సహా అధ్యక్షులు చల్లా కిషోర్ చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక "చల్లా కాంప్లెక్స్ లో జరిగిన సమావేశంలో జాతీయ వినియోగదారుల సదస్సు సన్నాహక సమావేశం రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు ఎం. నాగేశ్వరరావుపాల్గొన్నారు సీనియర్ నాయకులు జిల్లా గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాప్కో చైర్మన్ జి. సురేష్ కుమార్ మాట్లాడుతూ, కన్స్యూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ న్యూఢిల్లీ మరియు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో పుట్టపర్తిలో జాతీయ వినియోగదారుల సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి వినియోగదారుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సదస్సుకు రాష్ట్ర పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ )కు చెందిన ఉన్నతాధికారులు, లీగల్ మెట్రాలజీ శాఖ రాష్ట్ర కంట్రోలర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులను ఇప్పటికే ఆహ్వానించినట్లు తెలిపారు. అదేవిధంగా,ఇటీవల శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ శ్రీ ఆర్.జె. రత్నాకర్ను క్యాప్కో తరపున ప్రత్యేక అతిథిగా సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. క్యాప్కో గౌరవ అధ్యక్షులు ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా పుట్టపర్తి వేదికగా నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం
మంగళవారం
18 ఆగస్టు 2026

# బీసీలపై జగన్  కడితే... కూటమి వరాలిచ్చింది..!!

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లలో కోత వల్ల 16,800 పదవులకు బీసీలు దూరమయ్యారన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి నారా లోకేశ్ తన పాదయాత్రలో గుర్తించారన్నారు. అధికారంలోకి రాగానే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీలకు రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ బిల్లును రూపొందించామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయనున్నామన్నారు. బీసీలకు మరోసారి రాజకీయ పట్టం కల్పిస్తున్న సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

**కూటమి రాకతో బీసీలకు సంక్షేమ దన్ను**

సీఎం చంద్రబాబు రాకతో బీసీలకు మరోసారి మంచిరోజులు వచ్చాయని మంత్రి సవిత తెలిపారు. సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, బీసీలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత బీసీలకు మొదటి బడ్జెట్ లో రూ.39 వేల కోట్లు, రెండో బడ్జెట్ లో రూ.47 వేలు కోట్లు, మూడో బడ్జెట్ లో రూ.51 వేల కోట్లు కేటాయించామన్నారు. బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వ తదుపరి చర్యకు పంపించామని గుర్తు చేశారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. గీత కార్మికులకు మద్యంషాపులు, బార్లు కేటాయింపుల్లోనూ 10 శాతం మేర కేటాయించామన్నారు. మద్యం షాపుల లైసెన్స్ లో 50 శాతం రాయితీ ఇచ్చామన్నారు. వడ్డెరలకు క్వారీల కేటాయింపుల్లో 33 శాతం మేర రిజర్వేషన్లు, 50 శాతం మేర సినరేజీ మినహాయింపు ఇచ్చామన్నారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచామన్నారు. 62,541 నేతన్నలకు 200లు, 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 85,940 మంది నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. 71,536 మంది చేనేతలకు నేతన్నల సేవలో పథకం వర్తింపజేశామన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా చేనేతలకు మేలు కలుగజేయాలన్న సంకల్పంతో నేతన్నల సేవలో పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2024-26 మధ్య 15.67 లక్షల బీసీ లబ్ధిదారులకు రూ.15,588.64 కోట్లు చెల్లించామన్నారు. తల్లికి వందనం పథకం కింద రూ.15 వేల చొప్పున 10.46 లక్షల మంది బీసీ విద్యార్థులకు రూ.1,360.61 కోట్లు అందజేశామన్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంలో భాగంగా 40,610 మంది ఆటో డ్రైవర్లకు రూ.60.91 కోట్లు కేటాయించామన్నారు. స్త్రీ శక్తి పథకం వల్ల ఆటో డ్రైవర్లకు నష్టం కలుగకూడదన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు కూటమి ప్రభుత్వం అదనంగా రూ. 20 వేలు రాయితీ అందజేస్తోందన్నారు. తల్లికివందనం, ఫ్రీ బస్, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఉచిత ఇసుక, పెన్షన్లు ఇలా ప్రభుత్వ పథకాలన్నింటిలోనూ ఎక్కువగా లబ్ధి పొందేది బీసీలేనని మంత్రి సవిత తెలిపారు.

# “పచ్చ “ ని పాలన లో... ఇంటింటా”పచ్చ” ని సంసారం..!!





**రొద్దం ఆగస్టు 18: సీమ వార్త సాయంత్రం.** రొద్దం మండలం పాతర్లపల్లి గ్రామంలో “ఇంటింటా తెలుగుదేశం -- ఎన్డీయే కూటమి విజయాలు” కార్యక్రమాన్ని టీడీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు గారు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, బూత్ యూనిట్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత దీపం వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని నాయకులు వివరించారు. అలాగే పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పాతర్లపల్లి గ్రామ ప్రజలు సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు చేయాలని వెంకటేశ్వరరావు గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను సావధానంగా విన్న ఆయన, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**మంత్రి సవితమ్మ కృషితో రొద్దం మండలంలో అభివృద్ధి పరుగులు**

పెనుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువనేత నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, మంత్రి సవితమ్మ నాయకత్వంలో పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. “ఇంటింటా తెలుగుదేశం -- ఎన్డీయే కూటమి విజయాలు” కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా వివరించడం జరుగుతోందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ యూనిట్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## అమెరికా కలలకు గండి..

అసాధారణ ప్రతిభ కలిగిన వృత్తి నిపుణులకు అమెరికాలో శాశ్వత నివాసం కల్పించే ఈబీ-1ఏ గ్రీన్ కార్డ్ ఆమోదాల విషయంలో భారతీయులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2026 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో భారతీయుల ఆమోదం రేటు కేవలం 35 శాతానికి పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే ఇది చాలా తక్కువ కావడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా భారత టెక్నాలజీ నిపుణులపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది.

**గణాంకాలు ఏం చెబుతున్నాయి?**

యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) డేటాను విశ్లేషించిన బౌండ్‌లెస్ ఇమ్మిగ్రేషన్ సంస్థ ఈ గణాంకాలను వెల్లడించింది. దీని ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరంలో ఈబీ-1ఏ కేటగిరీ కింద భారతీయులు 14,250 పిటిషన్లు దాఖలు చేయగా, వాటిలో 6,993 ఆమోదం పొందాయి. అప్పుడు ఆమోదం రేటు 49.1 శాతంగా ఉంది. కానీ, 2026 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో (రెండు త్రైమాసికాలు) దాఖలైన 7,316 పిటిషన్లలో కేవలం 2,571 మాత్రమే ఆమోదం పొందాయి. దీంతో ఆమోదం రేటు 35 శాతానికి పడిపోయింది. ఇదే సమయంలో తిరస్కరణల సంఖ్య కూడా పెరిగింది.

**ఎందుకు ఈ పరిస్థితి?**

అసాధారణ ప్రతిభ, నైపుణ్యాలు ఉన్న వ్యక్తులు ఈబీ-1ఏ గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. దీనికోసం యూఎస్‌సీఐఎస్ నిర్దేశించిన పది ప్రమాణాలలో కనీసం మూడింటిని దరఖాస్తుదారులు తప్పనిసరిగా అందుకోవాలి. అయితే, గత కొంతకాలంగా అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణుల దరఖాస్తుల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. బౌండ్‌లెస్ ఇమ్మిగ్రేషన్ సహ వ్యవస్థాపకుడు జియావో వాంగ్ మాట్లాడుతూ.. “ఈబీ-1ఏ ఆమోదాల తగ్గుదల ప్రభావం భారత టెక్ నిపుణులపై ఎక్కువగా ఉంది. వారి తర్వాత చైనా దరఖాస్తుదారులపై కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది” అని తెలిపారు. ఇమ్మిగ్రేషన్ అటార్నీ జోయెల్ యానోవిచ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దరఖాస్తుదారుల నాణ్యత తగ్గలేదని, చట్టంలో మార్పులు రాలేదని, కానీ దరఖాస్తులను పరిశీలించే అధికారులు కఠినమైన ప్రమాణాలను వర్తింపజేస్తున్నారని ఆయన వివరించారు.

**ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ**

ఈబీ-1ఏ విభాగంలో తిరస్కరణలు పెరగడం, ఇతర ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డ్ విభాగాలలో సుదీర్ఘ నిరీక్షణ ఉండటంతో చాలా మంది భారతీయులు ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నారు. కొందరు ఈబీ-1సీ (మల్టీనేషనల్ మేనేజర్), ఈబీ-5 (పెట్టుబడిదారుల కార్యక్రమం) వంటి ఇతర మార్గాలను పరిశీలిస్తున్నారు. మరికొందరు అమెరికాను వీడి కెనడా, యూకే వంటి దేశాలకు వలస వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. మొత్తం మీద అమెరికాలో నైపుణ్యం కలిగిన వలసదారుల పట్ల పెరుగుతున్న కఠిన వైఖరి, ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతుల వలస సరళిని మార్చేలా కనిపిస్తోంది.

## మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి

సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు.

భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్‌ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22ఏ లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం ‘సంతానలక్ష్మి’గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22ఏ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

## ఔట్: 41.80 లక్షలు... డౌట్: 36.96 లక్షలు...

-మొదటిపేజీ తరువాయి

అంటే వీరి ఓట్లపై డౌట్ ఉంది. శాశ్వత చిరునామా మార్పు ఏఎస్‌డీడీలో అత్యధికంగా 28,64,052 మంది చిరునామా శాశ్వతంగా మారిన కేటగిరీలో ఉన్నారు. ఈ 25 నియోజకవర్గాల్లో ఎక్కువమంది శాశ్వత చిరునామాలు మారాయి. తర్వాత 7,59,346 మంది అన్ ట్రేసబుల్(గుర్తించలేని)/ఆబ్సెంట్(ఇళ్లలో లేని) వారుగా, 2,96,416 మంది మృతుల, 1,94,952 మంది ఇప్పటికే వేరు ప్రాంతాల్లో ఓటర్లుగా ఉండగా, మరో 65,951 మంది ఇతరుల జాబితాలో ఉన్నారు.

**అత్యధికం శేరిలింగంపల్లి..**

నియోజకవర్గాల వారీగా చూస్తే శేరిలింగంపల్లిలో అత్యధికంగా 3,29,828 మంది ఏఎస్‌డీడీ కేటగిరీలో ఉన్నారు. ఆ తర్వాత రాజేంద్రనగర్‌లో 2,47,005, మహేశ్వరంలో 2,35,331, ఉప్పల్‌లో 2,18,323, ఎల్బీనగర్‌లో 2,70,284, కుత్బుల్లాపూర్‌లో 2,76,924 మంది ఏఎస్‌డీడీ కేటగిరీలో ఉన్నారు. అత్యల్పంగా 85,267 మంది ఇబ్రహీంపట్నంలో ఉన్నారు.

**‘నో మ్యాపింగ్’లో కుత్బుల్లాపూర్ టాప్..**

కుత్బుల్లాపూర్‌లో ఏకంగా 3,00,553 మంది నో మ్యాపింగ్ జాబితాలో ఉన్నారు..తర్వాత ఉప్పల్‌లో 2,13,068, కూకట్‌పల్లిలో 2,11,703, మేడ్చల్‌లో 2,20,070, మల్కాజిగిరిలో 1,27,199 మంది ఈ కేటగిరీలో ఉన్నారు. ఈ కేటగిరిలో అత్యల్పంగా 12,481 మంది చారి?మనార్‌లో ఉన్నారు.

**అనామలీస్‌లో రాజేంద్రనగర్..**

అనామలీస్ కేటగిరీలో రాజేంద్రనగర్ 96,743 మందితో మొదటి స్థానంలో ఉంది. తర్వాత మహేశ్వరం 84,385, మల్కాజిగిరి 85,927, మేడ్చల్ 76,175, కుత్బుల్లాపూర్‌లో 72,973 మంది ఉన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో అత్యల్పంగా 27,878 మంది ఈ కేటగిరీలో ఉన్నారు.

**మహేశ్వరంలో మృతులెక్కువ..**

ఏఎస్‌డీడీలోని మృతుల్లో మహేశ్వరం 16,835 మందితో మొదటి స్థానంలో ఉంది. తర్వాత మేడ్చల్ 15,898, రాజేంద్రనగర్ 14,824, ఉప్పల్ 14,922, గోషామహల్ 13,237, కుత్బుల్లాపూర్ 13,733గా ఉన్నాయి. అత్యల్పంగా సనత్‌నగర్‌లో 4,172 మంది మృతుల కేటగిరీలో ఉన్నారు. అన్‌ట్రేసబుల్, ఆబ్సెంట్ కేటగిరీలో శేరిలింగంపల్లి 86,793 మందితో ముందుంది. తర్వాత ఎల్బీనగర్ 86,609, రాజేంద్రనగర్ 83,491, కుత్బుల్లాపూర్ 68,293, బహదూర్‌పురా 27,294గా ఉన్నాయి.

## మల్బరీలో వేరుకుళ్లు నివారణకు సాంకేతిక ప్రదర్శన

----- నా పట్టు.. నా అభిమానం 2.0 క కార్యక్రమం





**లేపాక్షి ఆగస్టు 18 సీమ వార్త సాయంకాలం** : నా పట్టు -- నా అభిమానం 2.0 కార్యక్రమంలో భాగంగా మంగళవారం విభూతిపల్లిలో మల్బరీ రైతులకు సాంకేతిక ప్రదర్శన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని అనంతపురం పట్టు పరిశ్రమ ప్రాంతీయ శాస్త్రవేత్త వి.ఎస్ రమ్య నిర్వహిం చారు.కార్యక్రమానికి శోభారాణి, జాయింట్ డైరెక్టర్, రాజు, అసిస్టెంట్ డైరెక్టర్, హిందూ పురం, శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ టి.వి. పార్థసారథి, టెక్నికల్ అసిస్టెంట్ తో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు. సందర్భంగా రమ్య వి.ఎస్. మల్బరీ తోటల్లో వేరుకుళ్లు వ్యాధి నివారణకు సాఫ్ మందును లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున వినియోగించే విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా ప్రదర్శిం చారు. అలాగే మల్బరీలో కీటకాల నివారణకు వేపనూనెను లీటరు నీటికి 5 మి.లీ. చొప్పునపిచికారీ చేసే విధానాన్ని వివ రించారు. అదేవి ధంగా, పట్టు పురుగుల పెంపకం సమయంలో సున్నం, విజేత పొడులను సుల భంగా చల్లేందుకు రూపొందించినకొత్త డస్టింగ్ యంత్రాన్ని రైతులకు ప్రదర్శిం చారు. ఈ యంత్రం వినియోగం ద్వారా సున్నం, విజేత పొడులను సమర్థవంతంగా చల్లడంతో పాటు రైతుల శ్రమను తగ్గించి, సమయాన్ని ఆదా చేయవచ్చని రమ్య వి.ఎస్. వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుల పాల్గొన్నారు.

## నల్ల మాడ లో ఎయిడ్స్ పై అవగాహన.

.....అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై కరపత్రాల పంపిణీ



**నల్లమడ ఆగస్టు 18 సీమ వార్త సాయంత్రం.** నల్లమాడ జూనియర్ కాలేజ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జన జాగృతి కదిరి వారు హె చ్ ఐ వి /ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి నివారణ పద్ధతులు, పరీక్ష మరియు చికిత్స గురించి సమాచారాన్ని జూనియర్ కాలేజ్ విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది. కళంకాన్ని తగ్గించడం, సురక్షితమైన పద్ధతులను ప్రోత్సహించడం మరియు ప్రజలు పరీక్షలు చేయించుకుని సేవలను పొందేలా ప్రోత్సహించడం . హె చ్ ఐ వి/ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, నివారణ చర్యలు వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యమని ప్రాజెక్ట్ మేనేజర్ తిప్పేస్వామి తెలిపారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి, క్యూ అర్ కోడ్ గురంచి విద్యార్థులకు కు వివరించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఉదయ్ కిరణ్ , కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు అలాగే జన జాగృతి ప్రాజెక్ట్ మేనేజర్ ఇ శ్రీనివాసాలు, నీరజా ప్యారి లు,రాఘవేంద్ర పాల్గొన్నారు.

# వినియోగదారుల.... హక్కుల సాధనే లక్ష్యం..!!



-మొదటిపేజీ తరువాయి

వినియోగదారుల సదస్సును ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శివమూర్తి మాట్లాడుతూ, జాతీయస్థాయి సదస్సులో వినియోగదారుల సమస్యలు, హక్కులు, వినియోగదారుల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై తీసుకోవాల్సిన చర్యలు, సలహాలు మరియు సూచనలను వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాల పరిధిలోని అన్ని వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు తోట చెన్నప్ప, సీనియర్ జర్నలిస్ట్ లింగప్రసాద్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, మహిళా వినియోగదారుల సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కిరణ్ చౌదరి,రోజ్లీ రాజేష్, జీఎం అధ్యక్షులు చిత్తప్ప తదితరులు పాల్గొన్నారు. జాతీయ వినియోగదారుల హక్కులు, వినియోగదారుల పరిరక్షణ, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన పెంపొందించే దిశగా ఈ సదస్సు కీలక వేదికగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.

సీమ వార్త సాయంకాలం

మంగళవారం
18 ఆగస్టు 2026

## అభివృద్ధి పనులు తెలియజేయడానికి డోర్ టు డోర్



**మడకశిర ఆగస్టు 18 సీమ వార్త సాయంకాలం** కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయడానికి డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టినట్లు అన్నవరం ఆలయ కమిటీ మెంబర్ జంబులబండ రామాంజనేయులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టిటిడి బోర్డ్ నెంబర్ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు . రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డోర్ టు డోర్ కార్యక్రమం. ప్రతి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని 189 బూత్ నందు అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రామాంజనేయులు . మాజీ కౌన్సిలర్ ఉమా శంకర్ . మాజీ మెంబర్ శ్రీనివాసులు . బూత్ కన్వీనర్ ఈశ్వర్ వార్డ్ అధ్యక్షులు మల్లీ అన్న . స్టోర్ డీలర్ కిష్టప్ప సీనియర్ లీడర్ వెంకటేశప్ప తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## భరత్ చంద్రను పరామర్శించిన
## మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర ఆగస్టు 18 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రామచంద్ర కుమారుడు భరత్ చంద్ర రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సవేరా ఆసుపత్రికి వెళ్లి భరత్ చంద్రను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## ప్రతి ఇంటికీ....అభివృద్ధి, సంక్షేమమే మా సందేశం.

.....రెండేళ్ల నమ్మకం... ప్రతి ఇంటి అభివృద్ధికి అంకితం!"
.... పాలసముద్రంలో డోర్ టు డోర్ కార్యక్రమాల్లో తెలుగు తమ్ముళ్లు.
... పాల్గొన్న... సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర.





**గోరంట్ల ఆగస్టు 18 సీమ వార్త సాయంత్రం.** కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే "ఇంటి-ఇంటికీ తెలుగుదేశం" కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు, గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామం లో నిర్వహించారు. బూత్ నెంబర్ 198 లో కుటుంబాలను సందర్శిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి, మై టిడిపి యాప్ ద్వారా వివరాలను నమోదుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, మనోహర్, సంజీవప్ప, పంచాయతీ అధ్యక్షులు జయచంద్ర రెడ్డి.ఫోటో మూర్తి, ఇర్షాద్ , సుధాకర్,మల్లి, కాటేపల్లి అంజి, వెంకటేష్,బూత్ కన్వీనర్లు, అంజి,నారాయణ, లక్మినారాయణ, అంజాద, తిప్పన్న,లక్ష్మీనారాయణ, లెజెండ్ సీనా,లింగప్ప, లక్ష్మీనారాయణ. అంజి, గంగాధర్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మెగా యూత్ ఫోర్స్....వ
## ంండల అధ్యక్షునిగా పాగుతోట వెంకటేష్.



**గోరంట్ల 18 సీమ వార్త సాయంత్రం.** మెగా యూత్ ఫోర్స్ గోరంట్ల మండల అధ్యక్షునిగా గోరంట్ల పట్టణానికి చెందిన జనసేన జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాగుతోట వెంకటేష్ ఎంపిక అయ్యారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మెగా యూత్ ఫోర్స్ కమిటీ ఎన్నికల్లో భాగంగా అధిష్టాన నిర్వాహకులు, జిల్లా నాయకులు గోరంట్ల మండల నూతన కమిటీ ఎన్నికల్లో భాగంగా పాగుతోట వెంకటేష్ ను ఎంపిక చేసినట్లు తెలిపారు. మా ఎన్నికకు సహకరించిన మండల నియోజకవర్గ జిల్లా స్థాయి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బెస్ట్ యూని వర్సిటీలో....ఇగ్నిట్రాన్-2కె 26
## పోస్టర్ మరియు వెబ్‌సైట్ ఆవిష్కరణ



**గోరంట్ల ఆగస్టు 18 సీమ వార్త సాయంత్రం.** స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ అప్లైడ్ టెక్నాలజీ నిర్వహించిన జాతీయ సాంకేతిక సదస్సు అయిన ఇగ్నిట్రాన్-2కె26 పోస్టర్‌ను మరియు అధికారిక వెబ్‌సైట్‌ను బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగళవారం యూనివర్సిటీ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో నేటి పోటీ ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో మమేకమవ్వడానికి విద్యార్థులకు ఒక ఉత్తేజకరమైన వేదికను అందించడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. అని అన్నారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డా. కె. నాగజ్యోతి మాట్లాడుతూ, ఈ చొరవను అభినందించారు మరియు విద్యార్థులలో నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత, సమస్య పరిష్కారం మరియు జ్ఞానాన్ని ఆచరణలో పెట్టే నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సహకారం, ఆరోగ్యకరమైన పోటీ మరియు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రోత్సహించడంలో ఇటువంటి వేదికల పాత్రను రిజిస్ట్రార్ డా. ఎ. ఇమ్మాన్యుయేల్ ప్రముఖంగా ప్రస్తావించారు. విద్యార్థులు, సాంకేతికత మరియు వాస్తవ ప్రపంచ సవాళ్లను అనుసంధానించే ఒక ప్రధాన సాంకేతిక వేదికగా ఇగ్నిట్రాన్-2కె26ను రూపొందించినట్లు సీట్ డీన్ డాక్టర్ ఎం. ముని బాబు పేర్కొన్నారు మరియు దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులను ఇందులో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు.2026 సెప్టెంబర్ 25న జరగనున్న ఈ సింపోజియంలో ?1 లక్ష వరకు విలువైన బహుమతులు అందించడంతో పాటు, ఏఐ ఇంప్రాంప్టు, రివర్స్ కోడింగ్, సైబర్ సిటిఎఫ్ , ఏఐ రీల్ మేకింగ్, ఇన్నోవేట్ఎక్స్ -- 6-గంటల హ్యాకథాన్, టోర్నమెంట్ ఆఫ్ స్ట్రాటజీస్, టెక్నికల్ క్విజ్, మరియు ఏజెంటిక్ ఏఐ ఒ మల్టీ-ఏజెంట్ సిస్టమ్స్‌పై వర్క్‌షాప్ వంటి ఉత్తేజకరమైన కార్యక్రమాలు ఉంటాయి."ఆవిష్కరించండి ౹ సృష్టించండి ౹ స్ఫూర్తినివ్వండి" అనే స్ఫూర్తిదాయకమైన ఇతివృత్తంతో, ఇగ్నిట్రాన్-2కె26 విద్యార్థులను తరగతి గదులకు అతీతంగా ఆలోచించేలా, ఆలోచనలను పరిష్కారాలుగా మార్చేలా మరియు ఆవిష్కర్తలుగా, భవిష్యత్ మార్పుకర్తలుగా ఎదిగేలా శక్తివంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## కదిరి పట్టణంలో ట్రాఫిక్ ను క్రమబద్ధికరించండి.

**కదిరి సి ఐ కి దీనికి పత్రం ఇచ్చిన... జనసేన పట్టణ అధ్యక్షులు చలపతి.**



**కదిరి ఆగస్టు 18 సీమ వార్త సాయంత్రం.** కదిరి పట్టణ జనాభా లక్షకు పైగానే ఉంది. కాబట్టి రోజు రోజు కూ ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఇందిరాగాంధీ సర్కిల్, కాలేజీ సర్కిల్, చౌక్, జీవిమాని సర్కిల్, రాయలసీమ సర్కిల్ లలో ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయడం వలన ఈ కూడళ్ళలో రద్దీ ఎక్కువగా ఉన్న సమయాలలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తువుంది.కాబట్టి పై కూడళ్ళలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని, అలాగే రోడ్లు భవనాల అతిధి గృహం ముందు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కదిరి పట్టణ జనసేన అధ్యక్షులు చలపతి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకొంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రవికుమార్,కాకర్ల రామచంద్ర,అంజిబాబు, ఇర్ఫాన్, రామ్మోహన్,మేకలచెర్వు రామచంద్ర, చక్రధర్, ప్రశాంత్, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు

## గలిబిపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది





**లేపాక్షి ఆగస్టు 18 సీమ వార్త సాయంకాలం** : మండలంలోని గలిబిపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యాక్రమనికి జిల్లా వ్యవసాయ అధికారి జీ. కృష్ణ య్య పాల్గొన్నారు. ఈ కార్యాక్రమంలో రైతులకు మొక్క జొన్న పంటకు వచ్చే ఎండు తెగులును అరికట్టడానికి పంట మార్పిడి చేసుకో వాలి. అలాగే ట్రైకోడెర్మ విరిడీ ని నేలలో పశువుల ఎరువుతో కలిపి వేసుకోవాలి,ఎండు తెగులును తట్టుకొనే రకాలను విత్తుకో వాలి అని సూచిం చారు. ఎలినినో ను ఎదురుకొంటాని ఆరుతడి పంటలు అయిన పెసర, మినుము,ఉలవ, జొన్న,సజ్జ,కొర్రలను సాగుచేయాలి అని తెలిపారు. నీటిని ఎక్కువ వృధా కాకుండా సూక్ష్మ నీటి పారుదల పద్ధతులను పాటించాలి.అలాగే పిఎండిఎస్ విత్తన గులికల గా మార్చి విత్తుకోవాలి అని తెలిపారు.ఈ కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మహేష్,శరత్.రైతు సేవ కేంద్రం సిబ్బంది విజయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## గోరంట్ల మండలంలో...
## మరో 11 పోలింగ్ బూత్‌లు పెంపు.

మొన్న జరిగిన ఓటమి సర్వే ప్రక్రియలో 10,956 ఓటర్ల లో పొరపాట్లు...
వారికి నోటీసులు జారీ.
గోరంట్ల మండలంలో 216 నుంచి 296 గా 70 నుంచి 81 కి పోలింగ్ స్టేషన్లు పెంపు.
పోలింగ్ స్టేషన్ లను పరిశీలించిన... తాసిల్దార్ మధు నాయక్.



**గోరంట్ల ఆగస్టు 18 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలంలో సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వివరాల పరిశీలన నిర్వహించడం జరిగింది. ఈ ప్రక్రియలో ఓటర్ల పేర్లు, వయస్సు తదితర వివరాల్లో తేడాలు లేదా చిన్నపాటి పొరపాట్లు ఉన్న మొత్తం 10,956 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది. నోటీసులు అందుకున్న ఓటర్లు బి ఎల్ ఓ లకు సహకరించి, నోటీసులను స్వీకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది. నోటీసులో సంబంధిత ఓటరు ఎదుట విచారణకు హాజరు కావాల్సిన తేదీని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. కాబట్టి ప్రతి ఓటరు తమకు నోటీసులో పేర్కొన్న తేదీన తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలి.విచారణకు హాజరయ్యే సమయంలో తమ వివరాలను నిర్ధారించేందుకు అందుబాటులో ఉన్న క్రింది పత్రాలలో తగిన పత్రాలను వెంట తీసుకురావాలని సూచించడమైనది: ఆధార్ కార్డు కుల ధృవీకరణ పత్రం బ్యాంకు పాస్‌బుక్ కుటుంబ సభ్యుల ధృవీకరణకు సంబంధించిన పత్రం/సర్టిఫికెట్ పోలింగ్ స్టేషన్ల పెంపు గోరంట్ల మండలంలో ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ స్టేషన్ల సంఖ్యను 81 పెంచడం జరిగింది.గోరంట్ల మండలం లో ఇప్పుడు 216 నుండి 296 పోలింగ్ స్టేషన్లకు పెంచడం జరిగిందన్నారు.

**మండలంలో కొత్త పోలింగ్ బూత్‌లు ఇవే..**

కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో: 233 -- శెట్టి చిన్నంపల్లి, 239 -- మల్లపల్లి, 248 -- మందలపల్లి, 256 -- గోరంట్ల టౌన్, 259 -- గోరంట్ల టౌన్, 261 -- గోరంట్ల టౌన్, 265 -- గోరంట్ల టౌన్, 276 -- చెల్లమయ్యగారి పల్లి, 278 -- కమ్మలవాండ్ల పల్లి, 287 -- వానవోలు ఏర్పాటైనర్లు తాసిల్దార్ తెలిపారు.కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల వివరాలను సంబంధిత బి ఎల్ ఓ లు మరియు ఎన్నికల అధికారుల ద్వారా తెలుసుకోవచ్చని, గోరంట్ల మండలంలోని ఓటర్లందరూ సర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులను స్వీకరించి, నోటీసులో పేర్కొన్న తేదీన అవసరమైన పత్రాలతో ఆ ఏ ఈ ఆర్ ఓ ఎదుట హాజరై, ఎన్నికల అధికారులు మరియు బి ఎల్ ఓ లకు సహకరించాలన్నని తాసిల్దార్ మధు నాయక్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల పూర్వ భావిసభ

**పావగడ ఆగస్టు 18 సీమవార్త సాయంత్రం.** పావగడ: పట్టణ సమీపంలో ఉన్న వై ఈ ఆర్ రంగయ్య శెట్టి డిగ్రీ కళాశాలలో గురువందనా కార్యక్రమం నిర్వహించేందుకు ఆగష్టు 23న 1987 నుంచి 2025 వరకు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల పూర్వభావి సమావేశాన్ని నిర్వహించనునట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బిఆర్ తిప్పేస్వామి, కార్యదర్శి ఎస్ మైఖేల్ నాడార్ లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గురువందన కార్యక్రమంలో చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఇందులో పూర్వ విద్యార్థులు పాల్గొని సూచనలు సలహాలు ఇవ్వాలని సమావేశానికి హాజరుకాలేని పూర్వ 2 5 2 9379944428, 9880056882, 9008106664, 9740778743 నెంబరకు ఫోన్ చేసి సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియ చేసారు.

## నాయి బ్రాహ్మణుల సంఘం అభివృద్ధికి
## తమ వంతుగా కృషి చేస్తాం



**మడకశిర ఆగస్టు 18 సీమ వార్త సాయంకాలం** నాయి బ్రాహ్మణుల సంఘం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఉద్యమకారుడు పంబి శ్రీనివాసులు, అన్నవరం ఆలయ కమిటీ మెంబర్ జంభూల బండ రామాంజనేయులు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ మెంబర్ పార్వతీ హుస్సేన్ మాట్లాడుతూ తమ సంఘం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ తాము చేస్తున్న పనులను తానే చేయడానికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఇతర కులస్తులు కూడా ఈ పని చేయడానికి ముందుకు వస్తున్నారని ఆ విధంగా కాకుండా నాయి బ్రాహ్మణులకు మాత్రమే ఈ పనులను అప్పజెప్పాలని ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలపడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో
## రన్నరప్‌గా ఆగలి జట్టు



**మడకశిర ఆగస్టు 18 సీమ వార్త సాయంకాలం** ఈషా ఫౌండేషన్ నిర్వహించిన 'ఈషా గ్రామోత్సవ వాలీబాల్ టోర్నమెంట్'లో, 'అగలి వాలీబాల్ క్లబ్' జట్టు రాష్ట్ర స్థాయి పోటీలో రన్నరప్‌గా నిలిచింది. ఈ అద్భుతమైన విజయానికి వారికి అభినందనలు! అగలి అనే చిన్న గ్రామానికి చెందిన ఈ జట్టు, తిరుపతిలో జరిగిన ఈ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని విజయం సాధించడం మండల ప్రజలకు గర్వకారణం. ఈ సందర్భంగా మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881